# విశాలాంధ్ర

## తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు

శనివారం 2 మార్చి 2019 12 పేజీలు


## శాంతన్‌కుమార్‌కు డాక్టరేట్



విశాలాంధ్ర - కాకినాడ : పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు సిహెచ్.శాంతన్‌కుమార్ సిద్ధాంత వ్యాసం మోడలింగ్ అండ్ అనాలిసిస్ ఆఫ్ సోలార్ ఫోటోవాల్టాయిక్ సిస్టమ్స్ అండర్ డిఫ రెంట్ పార్షియల్ షేడింగ్ కండీషన్స్ ఫర్ మ్యాగ్జిమం పవర్ పాయింట్ ట్రాకింగ్ యూజింగ్ మెటాహ్యూరిస్టిక్ ఆల్గోరిథమ్స్ జేఎన్టీయూకే అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈయనకు పీహెచ్‌డీ 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రా నిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించింది. శాంతన్‌కుమార్ తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జేఎన్టీయూకే డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యు యేషన్ అండ్ ఈఈఈ విభాగం ప్రొఫెసర్ డా.ఆర్.శ్రీనివాసరావు పర్యవే క్షణలో సమర్పించారు. ప్రస్తుతం హైదరాబాద్ భారత్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఈఈఈ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.

## శ్రీలతకు డాక్టరేట్



పరిశీలకుల బృందం సిఫార్సు మేరకు డి.శ్రీలత సిద్ధాంత వ్యాసం "సర్టయిన్ పెర్ఫార్మెన్స్ ఎన్‌హాన్స్ మెంట్ యాస్పెక్ట్స్ ఆఫ్ పవర్ సిస్టమ్ విత్ ఆప్టిమల్ యూనిఫైడ్ పవర్ ఫ్లో కంట్రోలర్" జెఎన్‌టీయుకె అధికారులచే ఆమోద ముద్ర పొందిదది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రి కల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగంలో లభించినది. తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టీయుకె యూనివర్శిటీ కాలే జ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ(యుసిఇకె) ఈఈఈ విభాగం ప్రొఫె సర్ డా.ఎస్.శివనాగరాజు పర్యవేక్షణలో సమర్పించారు. ప్రస్తుతం శ్రీలత గుంటూరు జిల్లా నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇనిస్టి ట్యూట్ టెక్నాలజీ (వీవీఐటీ) ఈఈఈ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు.